# దాగినపగ

ఇంద్రయ్య చాలాకాలంగా తాలూకా నాయకుడు— అదీ అధికార పార్టీలో.

జిల్లా నాయకుడిగా ప్రమోషను వస్తుందని ఓ నెల రోజులుగా ఆయన అనుయాయులు ఢంకా బజాయించి చెపుతున్నారు.

'తాలూకా నాయకుడు అవడానికి ఆయన జనానికి ఏం చేసాడు?' అని ప్రశ్నించుకోవద్దు. న్యాయంగా సేవ చేయదలచుకున్నవాడు ఊరి పొలిమేరలు దాటి రాలేడు.

అక్కడే సరిపోతుంది ఎంత చేసినా—

అయితే— ఈయన ఒక్కడూ ఒంటరిగా ఏదో సేవ చేసేద్దామంటే— అంతా ఊర్కుంటారేంటి? అంతా చేతగాని వాళ్ళా? కాదుగాక కాదు. అంచేత వాళ్ళు ఇతన్ని అంతగా ఏమీ చేయనివ్వరు. ఎంత నిస్వార్థంగా చేసినా 'ఏదో స్వార్థం లేంది ఎందుకు చేస్తున్నట్టు?' అని ప్రశ్నిస్తారు.

అయినా— పెళ్ళాం పిల్లలు ఉన్న ఎవడైనా— వాంళ్ళ బాగోగ్ని వదిలి, జనం సేవ ఎట్టా చేస్తాడు — చెప్పండి. తనకు మాలిన ధర్మం ఉండదు గదా! ఇంతకీ నేను చెప్పొచ్చేదేమంటే— చేసేవాణ్ణి చేయనివ్వరు— వాంళ్ళు చెయ్యరు. మొండికేసి ఎవడైనా చేస్తే— వెతుకులాడి బూరద చల్లి— యాగీ చేస్తారు. అప్పటికీ ఆగకపోతే 'పాపం మంచోడురా ఈ కాలం వాడు కాదు' అని ప్రారంభించి— జనం చేత పిచ్చిమారాజనిపించి చిట్ట చివరకు పిచ్చోడని — వాడు కలొకొచ్చేసరికి— 'పిచ్చి ముండాకొడుకు — ఆడికి మతిపోయి చానా కాలమైంది— లేకపోతే ఏమిటి పనులూ?' అనేస్తారు.

దాంతో— ఆ సేవకుడి పరిధి ఊళ్ళోని రొచ్చు గుంటలకు పరిమితమైపోయి శాశ్వితంగా ఆగిపోతుంది.

అంచేత— నాయకుడు కావాలనుకున్నవాడు — గ్రామాల్లో ఉన్న ప్రజా సేవ జోలికిపోడు— అంటే అలా అని ఊర్కోడు. ప్రజా సమస్యలని చెపుతుంటాడు. ప్రజా సేవలో సుడి పడ్డట్టు బాగా నటిస్తుంటాడు. ఎవడే బాధతో పైవాడి దగ్గరికొచ్చినా— తన వాంళ్ళే వీళ్ళు అన్నట్లుగా చూపుతాడు.



ఇట్టా పెరిగిపోతూ— జిల్లాస్థాయి కొస్తాడు. ఇక ఇక్కడా? ఇది దాటాక అసలు జనంతో పనేలేదు. పైననే తీరి చావదు. కిందకు చూసే అవకాశమే దొరకదు.

అలా జిల్లా లెవలు కొచ్చాడు పాపం ఇంద్రయ్య—

పై నాయకుడు ఒకడు— డాక్ బంగ్లాలో దిగబ



డ్డాడని తెల్సి— ప్రొద్దుటే కాలకృత్యాలు తీర్చుకొని — కల్సి వద్దామని బయలుదేరాడు— తోవలో రాయుడు కలిసాడు.


అడితో మాట్లాడుతూ పది అడుగులేసాడు — రాయుడేమో— ఈడు నన్నెడికో వెంట బెట్టుకొని లాక్కెళ్ళేటట్టున్నాడు అనుకొని— 'అమ్మాయి పురిటికొచ్చింది— ఆసుపత్రికెళ్ళి రావాలి— మళ్ళీ వస్తా' అని శెలవు తీసుకున్నాడు.

అక్కడి నుంచి బంగ్లా దగ్గరలోకొచ్చి— మలుపు తిరిగి గేటు వైపుగా నడవాలి. అటుగా పార చూసాడు ఇంద్రయ్య.

జనం అంత మస్తుగా ఉన్నట్లు అనిపించలేదు బంగ్లాలో.

ఇంతలో ఎనక నుంచి ఓ చిన్నలారీ స్పీడ్‌గా వచ్చినట్లనిపించింది. అయినా— నేను కనిపించక పోతేనా? అని ధైర్యంగా నడచాడు. పదడుగులు వెయ్యకముందే లారీ వెనకాతల నుంచి గుద్దేసింది! ముందుకు ఎగిరిపడ్డాడు. అంతటితో ఆగినా పోయేది! కానీ— ఆ వద్ద వాని పై నుంచి వెళ్ళిపోయి, ఎదురుగా వున్న కరెంటు స్తంభానికి గుద్దుకొని ఆగిపోయింది. లారీ ఆగగానే దాంట్లోని డ్రైవరు క్రిందికి దుమికి ఫరారయ్యాడు. క్లీనరు జాడ మాత్రం బొత్తిగా కనపడలేదు.

అప్పుడు నిముషాలలో— ఇంద్రయ్య చుట్టూరా జనం మూగారు. ఇంద్రయ్యేమో వచ్చుడయిపోయి — రక్తపు మడుగులో చచ్చిపడుకున్నాడు.



ఈ వార్త డాక్ బంగ్లాలో ఉన్న పెద్దాయనకు చేరింది.

పాపం ఆయన ఉన్న పళంగా వచ్చేసి— 'అయ్యో అయ్యో! ఈ జిల్లాకి ఆశాజ్యోతి— అనుకున్నాం. ఇదేం దుర్విధి— ఇది నిజమా? కలా? అనిపిస్తొంది, గదూ?' అని ప్రశ్నించి— కంట తడిపెట్టుకొని— ఓ దండ తెప్పించి— అక్కడే మెళ్ళో వేసి— ఓ ఫోటో తీయించుకొని— బంగ్లాలోకి చేరి పోయాడు ఆర్భాటంగా— అంతుమాలిన దుఃఖాన్ని జనాంతికంగా అభినయిస్తూ—

ఈలోపు పోలీసు రంగ ప్రవేశం చేయడం— పోస్టు మార్టంకు పంపడం. లారీ నెంబరు నోటు చేసుకొని— డ్రైవరెవడో, ఓనరెవడో ఎంక్వయిరీలో పడిపోవడం జరిగింది. ఇంద్రయ్యకున్న పొరళ్ళు ఈ వార్త అందగానే ధర్మాసుపత్రికాడికి చేరిపోయారు— పోస్టుమార్టం కాగానే ట్రాక్టరుపైన వేసుకొని ఊరేగింపుగా తీసుకెళ్ళారు— స్వంత ఊరుకు.

● ● ●

రూరల్ పోలీస్ స్టేషనుల్లో యస్.ఐ. రఘుపతి, సి.ఐ. రాములూ కూర్చుని వున్నారు. స్టేషనంతా జనంతో బిజీగా ఉంది. ఇంద్రయ్యది యాక్సిడెంటు కాదనీ— ఆ లారీ ఓనరు రామలింగం ఇంద్రయ్యకు ఆ తాలూకాలో ఉన్న ప్రత్యర్థి సాంబయ్యకు స్వయాన బావమరిది అనీ— ఇంద్రయ్యను తప్పించేస్తే— ఆ జిల్లా నాయకత్వానికి సాంబయ్యే ఏకైక వారసుడిగా అధిష్టాన వర్గం వారు గుర్తిస్తారనీ — తత్ పరిణామాల వల్ల జిల్లాను ఏకఛత్రాధిపత్యంగా ఏలవచ్చుననీ తలపోసి చక్కటి చిక్కటి ప్లాన్ వేసి ఈ పద్ధతిలో అయితే యాక్సిడెంట్ కేసు క్రింద కోర్టులో ఊర్కే పోతుందనీ— దీనికి లా ముగింపు ఇవ్వడం వల్ల చేతికి మట్టి కాకుండా— కాగల కార్యం గంధర్వులే తీర్చినట్టు పని సమాప్తమవుతుందని— చేసారనీ కొందరు అనుకోవడంతో— సాంబయ్య ఆస్తుల పైన— సాంబయ్య అనుయాయుల ఇంటిపైన— ఇంద్రయ్య వీరాభిమానులు— అప్పటి, అతి తాత్కాలికపు ఆవేశానికి నెత్తిత్తిపోయి— సామూహికంగా దాడులు జరపడంతో — అసలే ఇరుకు బందిలా దొడ్డిలా ఉన్న పోలీసు స్టేషను మరీ కంగాళీగా మారిపోయింది.

"ఇందర్నెందుకు తీసుకొచ్చారు?" అడిగాడు సి.ఐ. రాములు. స్టేషన్ చుట్టూరా చెట్లని క్రిందా నల్లా దగ్గరా, చిందర వందరగా ఉన్న మంది చూసి.

"మనకున్నవి రెండు సెల్లే గదాసార్! అప్పటికీ వాటిలో ఇరవైమంది లెక్కన కుక్కాను. అసలు వాటిలో పది మంది ఉంటేనే— నరకం కనిపిస్తుంది గదా!" అన్నాడు సి.ఐ. రాములు.

"బెయిలు కోసం ఎవరూ రాలేదా?"

"వస్తున్నారు. కానీ వీంళ్ళని రెండు మూడు రోజులన్నా ఇక్కడ ఉంచకపోతే అక్కడ— టెన్షను పెరుగుతుందేమోనని ఉంచాను సార్."

"ఇంపార్టెంటు వాళ్ళను— అయిదారుగుర్ని మూసేస్తే సరిపోదా?"

"ఏదయినా నాల్గు రోజులు తరువాతయితేనే బాగనుకుంటున్నాను సార్! ఈ లోపు ఎంతోకొం

త స్థిమితం వస్తది! చచ్చినోడి కోసం మనం నరుక్కుని చావడమెందుకని! అప్పుడు ఆవేశం పడిన వాంళ్ళే— సగం మంది జావకారి పోతారు సార్. కొందరేమో— ఎట్టా జరగాల్సి ఉంటే అట్టా జరుగుతది అని నిమ్మళ పడతారు. అప్పుడు వీళ్ల ను వదిలినా అంతగా మూవ్ మెంట్ రాదు. ఈలోపు మనం 'అసలిదీ ప్రకారం చేసిందేనా? లేక యాక్సిడెంటేనా? అనే దాన్ని గురించి ఎంక్వయిరీ లో పడవచ్చు సార్'' అన్నాడు యస్.ఐ.

యస్.ఐ. రఘుపతికి ఆ ఏరియాపై ఉన్న పూర్తి అవగాహన కొత్తగా వచ్చిన సి.ఐ. రాములుకు నచ్చింది.

''ఎన్నేళ్ళయిందక్కడ కొచ్చి'' అనడిగాడు నవ్వుతూ.

''రెండు సంవత్సరాలయింది సార్!''

''ఇలాంటివి ఇక్కడ తరచుగా జరుగుతుంటాయనుకుంటాను?''

''ఆ నేనొచ్చాక ఇది పధ్నాలుగో రాజకీయ హత్యసార్!''

''అంటే— ఇది హత్యేనంటావు?'' అన్నాడు రాములు రఘుపతిని చూస్తూ—

''నాకున్న అవగాహన అది సార్. ఇక్కడ వాంళ్ళు ఇట్టాంటివి చాలా నేర్పుగా చేస్తారు సార్! మనుషుల్ని రాజకీయాల పేరుతో చంపడం అంటే వీంళ్ళు ఆట పాటలుగా చేసేస్తారు సార్! పైగా ప్రతి పార్టీవాడూ— తాము తప్ప— అంతా హింసా రాజకీయాలే చేస్తున్నట్లుగా శాంతి మాటలు చెప్పి పబ్బం గడుపుకుంటారు మన దగ్గర. ఇంతెందుకు సార్ 'రంగరాజు లేడండి అదే అపోజిషన్ పార్టీ రంగరాజు— అతగాడు పోలీసు స్టేషనుకొచ్చి మనతో ఓ గంట కూర్చుని— అతని ఏరియా వ్యవహారాలు మాటాడాడూ. అంటే అతనిక్కడ ఉన్న టైంలో ఎక్కడో ఒక చోట హత్యో, దోపిడో జరిగిపోతుంది సార్. ఇతగాదిక్కడే మనం ఎదురుగానే ఉంటాడు గనుక— కేసులో పెట్టలేం గదా! మరి ఈ జరిగిన తతంగం ఇతని పార్టీ వాంళ్ళే. చేస్తారు బయట. వాళ్ళ కోసం అతను ఆ క్షణం నుంచే పైరవీ ప్రారంభిస్తాడు. పైగా ఎదుటి వాంళ్ళే— వీంళ్ళపై దాడి చేస్తే ఆత్మరక్షణ కోసం ఎదురు తిరిగితే— ఈ ఘోరం జరిగిందని ప్రూవ్ చేసే ప్రయత్నిస్తాడు సార్. అట్టాంటోళ్ళున్నారిక్కడ! అన్నీ పార్టీలలోనూ''

''మరి ఎవరెవర్ని కస్టడీలోకి

## సంగీతా బిజ్లానీ పెళ్ళి



ఇటీవల సంగీతా బిజ్లాని తన ప్రేమకి ఫుల్ స్టాప్ పెట్టేసింది. ఇన్ని రోజులు సల్మాన్ ఖాన్ తో సాగించిన ప్రేమ ఇపుడు పెళ్ళి రూపంలో మారబోతుంది.

సల్మాన్ ఖాన్— సంగీతా బిజ్లానిపై ఎన్నెన్నో వార్తలు వచ్చాయి. కొన్ని రోజుల క్రితం ఆ వార్తలన్నీ ఆగిపోయాయి. కారణం సల్మాన్ ఖాన్ వేరే అమ్మాయితో తిరగడంతో.

ఇటీవల సంగీత— సల్మాన్ ఖాన్ల ఎంగేజ్ మెంట్ అయిందట.

తీసుకున్నావు?''

''మనకు దొరికేదెవర సార్'' లారీ డ్రైవరే కదా! లారీ ఎక్సిండెంట్ గదా జరిగింది! లారీ ఓనరు రామలింగం నిన్న వచ్చి— లారీ విడిపించుకొని వెళ్ళిపోయాడు.

ఆర్.టి.ఓ. ఆఫీసులో కూడా మేనేజ్ చేసుకొనే ఉంటాడు సార్!

'రిపోర్టు వచ్చిందా!'

''వస్తుంది సార్! బ్రేక్ ఫెయిలయినట్టు వస్తుంది— చచ్చినోడికి— ఇన్సూరెన్సు క్లయిం చేస్తే అదీ వస్తుంది. కాని ఇది ఏక్సిడెంటేనా? అసలు ఏ లోడూ లేకుండా లారీ అటెందుకు వెళ్ళింది? డ్రైవరు ప్రొద్దుటే తప్ప త్రాగి ఎందుకున్నాడు? ఇవి మనం తెలుసుకోవాలి గద సార్!'' అన్నాడు నవ్వి.

'అందుకే మా వాంళ్ళు జాయిన్ కావద్దు రాజకీయంగా బాగా చికాకుగా ఉండే ఏరియా అది! నువ్వేమో సిటీ నుంచి వెళ్తున్నావు'' అన్నారు.

''ఎక్కడో ఒక చోట రెండేళ్ళు చేయాలి గదా! అని వచ్చాను'' అన్నాడు రాములు నవ్వుతూ.

''సార్ ఇవ్వాళ డ్రైవర్ని ఇంటెరాగేట్ చేద్దాం!'' అన్నాడు రఘుపతి.

''నేనూ వస్తాను—''

''వీంళ్ళను రేపూ ఎల్లుండీ రెండు అంచలుగా వదిలేద్దాం సార్.''

''అలాగే'' అని ఓ క్షణం ఆగి ''లారీ ఓనరు రామలింగాన్ని కూడా కస్టడీలోకి తీసుకుంటే మంచిదేమో?'' అనడిగాడు రాములు.

''ఆడ్ని అట్టా పట్టుకుంటే ఇటు నుంచి సాంబయ్య వస్తాడు సార్! ఆ వెంటనే ఊడిపోయిన మంత్రో— ఉన్న మంత్రో మన యస్.పి. గార్కి ఫోనూ చేస్తారు. మనకు అసలు విషయం అర్థం కాదు.

''–రి ఎలా?''

''రాత్రి క్లీనరు కూడా దొరికాడు. బాగా బెదురు గొడ్డులా అనిపించాడు. చూద్దాం! మరీ అవశర మనుకుంటే— సాంబయ్య పట్నం వెళ్ళింది చూసి — వాడ్ని మూసేసి— ఓ పూటలో పని ముగించుకొనే ఏర్పాటు చేద్దాం సార్!

''అంటే న్యాయాన్ని కనుక్కొనడానికి కూడా— ఇన్ని పుల్లిందలు పడాలన్న మాట! అదీ మనం కూడా ఈ పరిస్థితి చూసాక— అసలు న్యాయం మిగులుతుందా? అన్న అనుమానం రావడం లేదా నీకు'' అని నవ్వుతూ స్టేషను బయటకు నడచాడు.

''సార్! సి.ఐ. క్వార్టరు ఖాళీ కావడానికి ఇంకా నెల పట్టేట్టుంది గదా! వేరే ఏదైనా ఇల్లు చూడాలా?'' అన్నాడు రఘుపతి నచ్చి.

''అక్కర్లేదు. పోలీస్ గెస్ట్ హౌస్‌లో సౌకర్యంగానే ఉంది. అదీగాక నాకు పట్నంలో అయిదు రోజులు పని వుంది! ఆ తరువాత కూడా క్వార్టరు ఖాళీగాక పోతే— ఆలోచిద్దాం— నేను వెళ్తున్నాను. సి యూ'' అంటూ జీపెక్కాడు.

● ● ●

''నీ పేరు?'' అడిగాడు యస్.ఐ. రఘుపతి.

''రాంపండు'' అన్నాడు లారీ డ్రైవరు.

''ఎన్నేళ్ళుగా రామలింగం దగ్గర పని చేస్తున్నావు?''

''ఆరేళ్ళయిందండి.''

''యాక్సిడెంట్ చేసిన క్రితం రాత్రి లారీ ఎక్కడికెళ్ళింది?''

''తెలియదండి— ఆ సాయంత్రం— మా ఓనరు గారు— క్లీనరును మా ఇంటికి పంపారండి—

షడ్‌లో లారీ వుంది. రాధికా ట్రేడర్స్ దగ్గర నుంచి, మిరపకాయల బస్తాలు వ్యాగిన్ షడ్ దాకా నాల్గు ట్రిప్పులు వేయాలివెంటనే రమ్మనమని. నేను వెళ్ళానండి. లారీలో ఆయిలూ అదీ చెక్ చేసుకొని రాధికా ట్రేడర్సు వాంళ్ళ— మిరపకాయాల డక్కా దగ్గర బండి పెట్టానండి! అక్కడ నాల్గు ట్రిప్పులన్నది— అయిదు ట్రిప్పులు వేయాల్సి వచ్చిందండి. తెల్లారగట్ల నాలుగయింది. నేను లారీతో తిరిగి ఆఫీసు దగ్గరకొచ్చే సరికి నిద్ర ముంచుకొస్తుంటే అక్కడిదాకా నడచిపోయే ఓపిక లేక లారీ తీసుకొని— కాకా హోటల్ దగ్గరకొచ్చి బండి ఆపి 'చాయ్' త్రాగానండి. అప్పుడు క్లీనరేమో 'తోట కాడ నాల్గు దుంగలున్నవి. రామలింగం గారి భార్య ఇంటికెళ్ళినపుడుల్లా ఖాళీగా ఉన్నపుడు వేసుకురమ్మని పొరెడతంది— ఏసుకొచ్చి పడేసెల్దామన్నాడండి. పొద్దు పొడనంది దుంగల్ని లారీలో కెట్టా గూడా వేయడం తలక మాసిన నాయాల' అని తిట్టానండి. తెల్లారిందాకా అక్కడే కూర్చున్నామండి. టీ త్రాగడంతో నిద్ర రాలేదండి. పొద్దు పొడిచాక మొఖం కడుక్కోని నాస్తా చేసి— దుంగల కోసం లారీ అటుగా పోనిచ్చామండి' అన్నాడు తాపీగా.

"మరి త్రాగి ఉన్నావని డాక్టరు రిపోర్టులో ఉంది గదరా?" అన్నాడు రఘుపతి.

"క్లీనరు కనుక్కొనకుండానే— నిన్నడుగుతున్నాట్రా రాస్కెల్" అని గల్లా పట్టుకున్నాడు.

"తాగానని చెప్పాడా సార్" అని నడిగాడు డ్రైవరు.

"ఆడు అంతా నిజమే చెప్పాడురా! నువ్వే కథలు చెపుతున్నావు" అని రెండిచ్చి లాఠీతో ఇదిగో 442 క్లీనరూ ఈడు కలిసే గదా ఉంది. ఆడు చెప్పినట్లుగా ఈడూ చెప్పిందాకా కట్ట ఎక్కించండి అని" సెల్ నుంచి బయటకు వచ్చాడు.

అయిదు నిముషాల్లో జాఫర్ మరో కానిస్టేబులూ కలిసి డ్రైవరు కాళ్ళు ముడచి కర్రి తొడిగి కోళ్ళు గుదిలా వేసి— వెనక్కి దొలిపాడు.

"అదేంది కానిస్టేబుల్ గారూ! ఆడేం చెప్పాడు. ఇదేం అన్యాయమండీ" అంటూ గింజుకొన్నాడు వీపుపై ఊగుతూ.

పది నిముషాలయ్యాక వచ్చాడు యస్.ఐ. రఘుపతి.

జాఫర్ డ్రైవరు గుదిని సరి చేసి పాదాలు పైకి పట్టాడు.

లాఠీ ఆడడం మొదలయింది పాదాలపైన.

సెల్ ఎగిరిపోయేలా మొత్తుకున్నాడు డ్రైవరు కానీ నిజం చెపుతాననలేదు. మరో పావుగంట ఆగి—

చేతులకు రూళ్ళ కర్రేసెయ్యమన్నాడు యస్.ఐ.

అర చేతులకు రెండు వైపులా రూళ్ళ కర్ర లేసి నత్తడం ప్రారంభమైంది. పెద్దగా మొత్తుకున్నాడు డ్రైవరు.

సీను క్లయిమాక్స్‌కు రాంది. నిజం చెప్పేట్టులేదని—

తిరిగి లాఠీ పాదాలపై వెనక ముందూ వాయించి పారేసాడు.

నిర్దాక్షిణ్యంగా అపుడు దొనకొచ్చి 'సార్' చెప్తా సార్' అన్నాడు.

దండం పెడ్తానని ఏడుస్తూ ఆపారు వాయిద్యం.

"ఇక చెప్పు" అన్నాడు రఘుపతి చెమటలు తుడుచుకుంటూ.

"గుది తీయండి సార్ చెప్తాను" అన్నాడు డ్రైవరు ఏడుస్తూనే.

"అక్కర్లేదు— నోటికేం అడ్డం కానియ్" అన్నాడు రఘుపతి.

"ఇంద్రయ్యని యాక్సిడెంట్ చేసి చంపేస్తే ఇరవై వేలు ఇస్తానని సాంబయ్యగారు చెప్పాడు సార్. పదివేలు అడ్వాన్సుగా కూడా ఇచ్చాడు సార్! నా బిడ్డపై ప్రమాణం చేయించుకున్నాడు. మాట తప్పితే బిడ్డ పోతదని. వీలు కోసం చూస్తున్నాను సార్. ఆ వేళ్ళ దుంగలకోసం వెళ్తుంటే సడన్‌గా కనిపించాడు సార్ ఇంద్రయ్యా.

"ఇక మళ్లీ అవకాశం రాదనిపించి— ఎక్కించేసాను' అని ఆగాడు గుస పెడుతూ.

'మీ ఓనరు రామలింగానికీ సంగతి తెలియదట్రా?'

"ఆయనకు బొత్తిగా తెలియదు సార్! పాపం ఆయన ధర్మరాజు. ఇట్టాంటి వంటే ఆయనకు చచ్చే భయం—

"మరి నువ్వు తాగి ఉన్నావని డాక్టర్ రిపోర్టుంది."

"ప్రొద్దుట నాస్తా చేసి, తల దిమ్ముగా వుంటే రెండు పొట్లాం మింగాను సార్."

"నీకూ ఇంద్రయ్యకూ ఏమైనా పగలున్నాయట్రా?" మాట్లాడలేదు డ్రైవర్.

అంతా చెప్తానని మధ్యలో మౌన వ్రతమేమిట్రా రాస్కెల్' అని లాఠీ లేపాడు.

"నేనే లారీ ఎక్కించానని చెప్పాగా. ఇంక ఈ సంగతులెందుకు సార్" అన్నాడు కుళ్ళుతూ కీచు గొంతుతో.

పెడేల్న మోగింది లాఠీ పాదంపైన.

కోళ్ళుగుది అడ్డంగ మలిచి— కట్టై ఉన్న చేతుల పై బూతు కాలు పడింది.

"చెప్తా సార్! చెప్తా! కొట్టకండి— దండం పెడతా!"

"చెప్తానన్నది చెప్తే అసలీ పని మాకుండదు గదరా దొంగనా కొడక" అని ఊ కానియ్ అంటూ స్టూలుపై కూర్చున్నాడు రఘుపతి.

"రామలింగం దగ్గరకు రాకముందు నేను ఇంద్రయ్య గారి తమ్ముడి ట్రాక్టరు డ్రైవరుగా ఉన్నాను సార్! అప్పటికింకా పెళ్ళి కాలేదు. ఆ ఊళ్ళోనే మా కులపు పోరి మాలచ్చిని పెండ్లి చేసుకోవాలనుకున్న వరి గడ్డివాముల కాడా కంది చేలలో ఇద్దరం కల్సుకుంటుంటే వాళ్ళం. టైం దొరికినప్పుడల్లా.

ఆ పోరి ఇంద్రయ్య కంళ్ళలో పడ్డది.

ఒకనాడు ఇంద్రయ్య చొప్పదొడ్డి కాడ ఉన్న

## కాళ్లని చూపిస్తే సినిమా ఛాన్స్



పేట్ ఫామ్స్ చిత్రం హీరోయిన్ 'వందిని సింగ్ తన చెల్లెలితో ఒక పార్టీకి వచ్చింది. ఈ పార్టీలో ఇద్దరు అక్కాచెల్లెళ్ళు పై దుస్తులు మాత్రమే ధరించి క్రింది సగభాగం నగ్నంగా వదిలేశారు. పార్టీకి వచ్చిన అందరి దృష్టి వాళ్ళ నగ్న కాళ్ల మీద నిలిచిపోయాయి.

కారణం తనతో పాటు తన చెల్లెలికి కూడా సినిమా ఛాన్సులు రావాలని ప్రయత్నిస్తుంది కాబోలు.

ప్పుడు ఈ పోరి చేని కాడ్నుంచి గడ్డి మోపెత్తుకొని వస్తూ కనపడ్డది.

పిలిచాడు.

మోపు కింద పడేసి వెళ్ళింది.

చొప్పదొడ్లే ఉన్న కరివేపాకు చెట్టు దగ్గరకెళ్ళాక కోతి మోరపాడు దగ్గర ఆగమని కొత్తిమెర కాడలు గిల్లుమన్నాడట.

పెద్దమనిషి గదా గిల్లుతూ కూర్చుంది.

పెళ్ళి చేసుకోవానే అనడిగాడట.

ఏం చెప్తదది మాటాడలేదట.

''ఖమ్మంలో మంచి పోరడున్నాడు. చేసుకుంటావా. ఆర్.టి.సి. బస్సు డ్రైవరుగా చేర్పించిన'' అన్నాడట.

మాటాడక కొతిమిర ఆకులు గిల్లుతూం దట.

పొద్దువాలిందాక— అట్లాగే అదీ ఇదీ అడిగి—

'నువ్వెవడిని మనువాడినా— సాయం చేత్తాలే గానీ— నాకో చిన్న సాయం చేయాల్నే' అన్నాడట.

''నేనేం చేత్త ఈ దొరకి'' అన్నట్టుగా తల ఎత్తి చూసిందట.

''ఇంద్రయ్య కంళ్ళలోని కోరిక— కాటేయడానికి సిద్దమైన కాలనాగులా కనిపించిందట. అదేందయ్యా— నీ బిడ్డంటిదాన్ని'' అందట పాదు దగ్గర నుంచి లేస్తూ.

దగ్గరికొచ్చి చెంపపై ఒక్కటిచ్చి ''ఏందే కూసావ్. కొవ్వు బట్టినావా? అందు కేనే పిలిచింది' అని చేయి పట్టుకొని మెక్క విరచి క్రింద పడేసి— ఆక్రమించుకున్నాడట. నోరిప్పితే చంపుతనన్నడట. అది గడ్డిమోపు కూడా తేలేదు ఇంటికి.

ఆ మర్నాడు నాకు కలిసింది.

ఏడ్చింది నన్ను వాటేసుకొని.

''ఏందే?'' అన్న సార్.

''నేను చచ్చిపోతనంది.''

''ఎందుకే ఇయ్యాళ పోయి పెంళ్ళాడదాం పద''! అన్నాను.

తల అడ్డంగా ఊపింది.

''ఏందే ఏందే పిచ్చి మొఖమా? అని ఎంత మొత్తుకున్నా— బతిమాలినా ఏమీ చెప్పలేదు. ఆ

ప్రొద్దు టే— నేను మా ఆసామివి. వడ్లు పోరుగూరు మిల్లు కాడకు తోలి బియ్యం పట్టించుకొని వచ్చేసరికి— ఇంట్లో చచ్చిపడుంది. పురుగుల మందు తాగిందట.

## దేవానంద్ వయసు



దాదాపు 25 సంవత్సరాల ముందు దేవానంద్ 'తీన్‌దేవియా' అనే సినిమా తీశాడు. అందులో నందా, కల్పనా, సిమ్మీ నటించారు. ఈ ముగ్గురు హీరోయిన్‌లు ముసలి వాళ్ళు అయ్యి సినిమా పరిశ్రమ నుంచి తప్పుకున్నారు. కాని దేవానంద్ ఇపుడు కన్నె పిల్లల్ని తన పరసన పెట్టుకుని సినిమాలు తీస్తున్నాడు.

అంటే, దేవానంద్ వయసు సంవత్సరానికి ఒక సంవత్సరం తగ్గుతుంది అన్నమాట!

'మరి ఇది ఇంద్రయ్యే చేసిండని నీకెలా తెల్సింది?'' అడిగాడు.

''అదా! దీని ఎనకే రాంబాబు అన్నపోరి— గోడ్లు తోలుకుంటూ వస్తూంది. గడ్డి మోపుడొంక ఒంటెరిగా పడేసి ఉంది గదా. దానిపై గోడ్లు పడినాయి. వాటిని దూరంగా అల్లించి— అటూ ఇటూ పారచూస్తే— ఈ పోరి ఇంద్రయ్యతో దొడ్లో కనపడ్డదట. అప్పటి నుంచి మా లచ్చి అన్నం నీళ్ళూ ముట్టక ఉండిపోయింది. ఆ తరువాత పురుగుల మందు తాగింది. ఈ సంగతి తెల్సినాక ఈడ్నెట్ట చంపాలా? అనుకున్న. అంత పెద్దోడు గదా! నా నుంచి కాదనిపించింది. ఆ తరువాత ఆడిబిడ్డను ఆగం చేద్దామనుకున్న. ఒకనాడు మళ్ళీ ఆడు కండ కానరంతో తప్పు చేస్తే ఈ పిల్ల తప్పేముంది ఛ! అనిపించింది. సాంబయ్య స్వయంగా వచ్చి ఇది సంగతి'' అని చెప్పాక కొంచెం ధైర్యమొచ్చింది సార్! ఆడి పనీ తీరుతాది. నా కసీ తీరుతది అనుకున్న అని ఆగాడు.

డ్రైవరు బయానా పైన సాంబయ్యను అరెస్టు చేయడంతో జిల్లాలోని రాజకీయ పార్టీలు అన్నింటిలో అంతుమాలిన కలవరం కల్గింది.

ఇది పోలీసు వాళ్ళ తెంపరితనం అనే దాకా పోయారు. ఇది గమనించిన సి.ఐ. రాములు ప్రమాదం ఏమి లేదు గదా?" అనడిగాడు రఘుపతిని.

''ప్రమాదమే అన్నంత హడావుడి చేస్తారు సార్! మనం తప్పు చేయనంతవరకూ ఏ ప్రమాదం ఉండదు. అయినా— ఈ పెద్ద మనుషులలో ఉన్న అసలు భయం చెప్పమంటారా సార్! అని సి.ఐ. వైపు చూసి 'ఈళ్ళందరిదీ ఇలాటి చరిత్రే గనుక ఎంత పెద్దరికమున్నా అరెస్టు చేస్తారేమోనని' అన్నాడు.

నవ్వాడు రాములు— రఘుపతి అనగాహనకు చాలా సంతోషమనిపించింది.

Go Head అన్నాడు ధైర్యంగా.

Thank You Sir అంటూ లేచాడు రఘుపతి.

